పత్రికాప్రకటన                                                    కాకినాడ, నవంబర్ 23, 2018.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలని క్రీడల ద్వారా శరీర దారుఢ్యంతో పాటు మేధస్సు పెరుగుతుందని జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున తెలిపారు.

తూర్పు గోదావరి జిల్లాలోని వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ నెల 17,18,19 తేదీలలో ముంబయిలో జరిగిన జాతీయ స్థాయి కర్రసాము, కత్తి సాము పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులను శుక్రవారంనాడు కాకినాడ కలక్టరేట్‌లోని జాయింట్ కలక్టర్ తన ఛాంబర్‌లో అభినందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టర్ మాట్లాడుతూ జిల్లా తరుపున ముంబయిలో జరిగిన జాతీయ స్థాయి సిలంభం(కర్రసాము)పోటీలలో పాల్గొని గెలుపొంది మన జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారన్నారు. క్రీడారంగంలో కీర్తి సంపాదించిన క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని, వారి స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి, మన దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలువాలన్నారు. చిన్నతనం నుండి ఆటలలో రాణించడం ద్వారా వారి బుద్ధి వికాసం పెరిగి విద్యలో రాణించి ఉన్నత పదవులు అధిరోహించాలని జేసి సూచించారు.

ఈ కార్యక్రమంలో సమాచార శాఖ డిడి యం.ఫ్రాన్సిస్, వ్యాయామ ఉపాధ్యాయులు, టీమ్ కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )